
కాగజ్‌నగర్ పట్టణంలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి కోనప్ప సతీమణి రమాదేవి


కౌటాల: వారసంతలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కోనప్ప తనయుడు కోనేరు వంశీ కృష్ణ

# బీజేపీ, బీఎస్పీ మాటలు నమ్మొద్దు

- బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే కోనేరు కోనప్ప
- చింతలమానేపల్లిలో ఎమ్మెల్యే పర్యటన
- గ్రామాల్లో కొనసాగుతున్న ప్రచారం


చింతలమానేపల్లి : రణవెల్లిలో ఎమ్మెల్యే కోనప్పకు స్వాగతం పలుకుతున్న నాయకులు, కార్యకర్తలు

చింతలమానేపల్లి, నవంబర్ 20: ఎన్నికల ముందు దోస్తీ కట్టి వచ్చే బీజేపీ, బీఎస్పీ నాయకులు చేప్పే మాయమాటలు నమ్మొద్దని ఎమ్మెల్యే కోనప్ప పేర్కొన్నారు. ఇతర పార్టీల నాయకుల మాయ మాటలు నమ్మకుండా అభివృద్ధి చేసే ప్రభుత్వానికి ఓటు వేయాలని కోనప్ప సూచించారు. ఈ సందర్భంగా ఆయన మండలంలోని రణవెల్లి, కారెబెబ్బన, టేకంగూడ, బూరెపల్లి,కోర్సిని గంగాపూర్ గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, బీజేపీ,బీఎస్పీ ఇద్దరు ఒక్కడే, అభివృద్ధిని ఆపేందుకు ఆర్ ఎస్ ప్రవీణ్‌కుమార్ సిర్పూర్‌కి వచ్చాడన్నారు. అలంపూర్‌లో డిపాజిట్లు రావని తెలిసి సిర్పూర్‌కి వచ్చాడని సొంత నియోజకవర్గంలో గెలవలేని వాడు ఇక్కడ ఎలా గెలుస్తాడని ప్రశ్నించారు. కేవలం బీజేపీ అమిత్‌షా ఆదేశాలతో ప్యాకేజీ తీసుకుని తెలంగాణలో పోటీ చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీకి సపోర్ట్‌గా సిర్పూర్‌కి వచ్చి పోటీ చేస్తున్నాడన్నారు. కుల,మతాలను రెచ్చగొట్టి రాజకీయాలు చేస్తున్నాడని విమర్శించారు. సిర్పూర్‌లో ఇవన్నీ చెల్లవని, అభివృద్ధి చేసే వారికే ప్రజలు పట్ట కడుతారని పేర్కొన్నారు. ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానిక కృషి చేస్తున్నదని చెప్పారు. ఎస్టీ బిడ్డలకు పోడు భూమి పట్టాలు అందించామని చెప్పారు. త్వరలోనే అన్ని వర్గాల పోడు రైతులకు పోడు పట్టాలు అందిస్తామన్నారు. లావుని పట్టాలు కలిగి ఉన్న ప్రతీ రైతుకు బందోబస్తు పట్టాలు ఇస్తామని ఎమ్మెల్యే కోనప్ప తెలిపారు. నియోజకవర్గంలోని యువతి, యువకులకు ఫ్రీ కోచింగ్ సెంటర్లు పెట్టి కోచింగ్ ఇప్పించానన్నారు. విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లిష్ పుస్తకాలు పంపిణీ చేశామని, నియోజకవర్గంలో అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేసుకొని ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. అభివృద్ధిని ఆపే శక్తులు ఒక్కటై వచ్చినా, ఓటుతో తరిమి కొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కాగజ్‌నగర్‌లో ఒక్క ఆసుపత్రి పెట్టి నియోజకవర్గ ప్రజలను దోచుకుంటున్నాడని, అదే కాగజ్‌నగర్‌లో తాను అన్నదాన సత్రం పెట్టి అన్నం పెడ్తున్నాని చెప్పారు. దోచుకునే టోడు కావాలా.. అన్నం పెట్టే తను కావాలో ఆలోచించి ఓటు వేయాలని సూచించారు. అనంతరం గంగాపూర్ గ్రామం నుంచి బీజేపి, కాంగ్రెస్, బీఎస్పీ పార్టీలను నుంచి యువకులు, గ్రామస్తులు ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ డుబ్బుల నానయ్య, జడ్పీటీసీ శ్రీదేవి, ఎంపీపీలు ధన్‌రాజ్, మనోజీత్ మండల నాయకులు డుబ్బుల వెంకయ్య, రౌతు దేవాజీ, డోకె శ్రీనివాస్, ఉమా మహేశ్, దంద్రే దేవాజీ, దంద్రే అంజన్న, జెల్లానాని, రాజన్న, సత్యనారాయణ, ఎల్కారి మల్లేశ్, ఆశన్న,మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**• పల్లెల్లో జోరుగా బీఆర్‌ఎస్ ప్రచారం**

చింతలమానేపల్లి, నవంబర్ 20: మండలంలోని రుద్రాపూర్‌లో సోమవారం అభయాంజనేయ ఆలయంలో పూజలు చేసి ప్రచారాన్ని కోనురు కోనప్ప కోడలు కోనేరు మధులిక ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె గ్రామంలో ఇంటింటా తిరుగుతూ ప్రచారం చేశారు. బీఆర్‌ఎస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోనేరు కోనప్ప కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రంగయ్య, శ్రీనివాస్, ఆకాశ్, సత్తన్న, కోటేశ్, మహేశ్, చేతన్,సురేశ్, కార్యకర్తుల పాల్గొన్నారు.

**• కాగజ్‌నగర్‌లో ..**

కాగజ్‌నగర్, నవంబర్ 20: కాగజ్‌నగర్ పట్టణంలోని పలు కాలనీల్లో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోనేరు కోనప్ప సతీమణి కోనేరు రమాదేవి సోమవారం ప్రచారం చేశారు. సిర్పూర్ ప్రజలు ఇప్పటి వరకు ఎమ్మెల్యే అభ్యర్థి కోనేరు కోనప్పను మూడుసార్లు ఆశీర్వాదించారని, నాలుగోసారి కూడా కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో కోనప్పను గెలిపించాలని కోరారు. కాగజ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలో చాలా అభివృద్ధి పనులు జరిగాయని, మరింత అభివృద్ధి జరుగుతుందని సూచించారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే అభి వృద్ధి సాధ్యమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ ప్రచారంలో కౌన్సిలర్లు సాగరిక, మహేబూబ్, మాజీ మున్సిపల్ చైర్మన్ సీపీ విద్యావతి, నాయకులు వీవీ ప్రసాద్, మామిడాల మమత, నీరజ గౌడ్, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**• కోనప్పను మరోసారి ఆశీర్వదించండి**

సిర్పూర్(టీ), నవంబర్ 20 : సిర్పూర్(టీ) ఎమ్మెల్యేగా మరోసారి కోనేరు కోనప్పను ఆశీర్వదించాలని మండల బీఆర్‌ఎస్ నాయకులు మండలకేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండలకేంద్రంలోని దుబ్బగూడ కాలనీలో మండల బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సిర్పూర్(టీ)లో బీఆర్‌ఎస్‌ని ఆదరించి, ఎమ్మెల్యేగా మరోసారి కోనప్పకు అవకాశం ఇవ్వాలని ఓటు అభ్యర్థించారు. ఆయన వెంట మండల బీఆర్‌ఎస్ నాయకులు కీజర్‌హుస్సేన్, ఈర్త సత్యనారాయణ, సుహేల్ అహ్మద్, తోట మహేశ్, బోమ్మన శ్రీనివాస్, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**• ఇట్యాలలో గడుపగడుపకూ ప్రచారం**

దహెగాం,నవంబర్20: మండలంలోని ఇట్యాల గ్రామంలో ఎంపిటిసి గజ్జల జయలక్ష్మి, బీఆర్‌ఎస్ నాయకులు గజ్జల సురేశ్‌ల ఆధ్వర్యంలో గడపగడపకూ ప్రచారం నిర్వహించారు. కోనేరు కోనప్పను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరుతూ బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేశారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే కోనప్ప చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ఈ ప్రచారంలో సర్పంచ్ వశాక మురారి, షేక్‌షరీఫ్,మాజీ సర్పంచ్ తుకరాం, మాలీ సంఘం మండలాధ్యక్షుడు మోర్ల నాగేశ్ పాల్గొన్నారు.

**• కౌటాలలో హోరా హోరీగా ప్రచారం**

కౌటాల, నవంబర్ 20 : ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రచారాలు జోరందుకున్నాయి. సోమవారం మండల కేంద్రంలో వారసంతలో అన్ని పార్టీలు ప్రచారాన్ని వేగవంతం చేశాయి. బీఆర్‌ఎస్ తరుపున ఎమ్మెల్యే తనయుడు కోనేరు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోనేరు వంశీ వారసంతలో ప్రచార ర్యాలీ నిర్వహించారు. ఆయన నివాసం నుంచి బస్టాండ్ వరకు కార్యకర్తలతో భారీ ర్యా లీ తీశారు. అయితే బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి పాల్వాయి హరీశ్ బాబు సైతం వారసంతలో ర్యాలీ తీశారు. కోనేరు వంశీ బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ఎమ్మెల్యే కోనప్ప చేస్తున్న సేవా కార్య క్రమాలపై ప్రజలకు తెలియజేశారు. మన ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలని ఆయన కోరారు. బస్టాండ్ వద్ద ఇరు పార్టీలు ఎదురు ఎదురు కావడంతో దాదాపు 3 గంటల పాటు ఇరు వర్గాలు అక్కడే పాటలతో, నినాదాలతో పోటా పోటీగా నృత్యాలు చేశారు. చివరకు కౌటాల సీఐ సాధిక్ పాషా ఇరు పార్టీల నాయకులను సమదాయించి అక్కడ నుంచి పంపించి వేశా రు.ఆయన వెంట ఎంపీపీ బసార్కర్ విశ్వనాథ్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కుమ్రం మాంతయ్య, కోఆప్షన్ సభ్యుడు అజ్మత్ అలీ, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు బ్రహ్మయ్య, సర్పంచ్ మౌనిష్, ఎంపీటీసీ మనీశ్, తిరుపతి, మాజీ ఎంపీపీలు శ్రీనివాస్ గౌడ్, గంగారాం, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు వసంత్‌రావు, మహిళా అధ్యక్షురాలు బండి శైలజా గౌడ్, యూత్ అధ్యక్షుడు రవీందర్‌గౌడ్, సీనియర్ నాయకులు సంజయ్‌సింగ్, విలాస్ గౌడ్, ప్రకాశ్, సత్యనారాయణ గౌడ్, ఫణీందర్‌గౌడ్, సంతోశ్, శ్రీనివాస్, డబ్బా బాపు, రాంచందర్ గోపాల్, అశోక్, ప్రకాశ్, శంకర్, బాలు, రమేశ్ ఆయా గ్రామాల నుంచి వచ్చిన ప్రజా ప్రతినిధులు, బీఆర్‌ఎస్ కార్యకర్తలు, నాయకులు ఉన్నారు.


**• నిబంధనలకు విరుద్ధంగా బీజేపీ ప్రచారం..**

కౌటాల మండల కేంద్రంలో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి పాల్వాయి హరీశ్ బాబు నిబంధనలకు విరుద్ధంగా బస్టాండ్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక బస్టాండ్ ప్రాంగణంలో ప్రచార వాహనంతో వెళ్లి అక్కడ ప్రసంగించారు. ఎన్నికల అధికారులు ఎవరు పట్టించుకోవపోవడంతో అధికారుల పనితీరుపై పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు.



ఛట్ పూజల్లో పాల్గొని దీపం వెలిగిస్తున్న బీఆర్‌ఎస్‌అభ్యర్థి , ఎమ్మెల్యే కోనేరు కోనప్ప


## ఛట్ పూజల్లో ఎమ్మెల్యే కోనప్ప

కాగజ్‌నగర్, నవంబర్ 20: కాగజ్‌నగర్ పట్టణంలోని ఎస్పీఎం క్రీడా మైదానం కొలనులో నిర్వహించిన ఛట్ పూజల్లో సిర్పూర్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోనేరు కోనప్ప సోమవారం వేకువ జామున పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన మహిళలు పిండి వంటలతో పాటు పండ్లు, చెరుకు గడలతో క్రీడామైదానంలోని కొలను వద్ద ఆదివారం ఛట్ పూజలు ప్రారంభించారు. కొలను నీటి నుంచి సూర్యభగన్‌వాడికి ప్రత్యేకంగా పూజలు చేశారు. సోమవారం వేకువజామున ముగింపు ఛట్ పూజ కార్యక్రమంలో ఆయన పాల్గొని పూజలు చేశారు. ఈయన వెంట బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.


దహెగాం: ఇట్యాలలో బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేస్తున్న నాయకులు


కౌటాల: బస్టాండ్ వద్ద హోరా హోరీగా ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్, బీజేపీ నాయకులు


సిర్పూర్(టీ) : దుబ్బ గూడ కాలనీలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకుల


రుద్రాపూర్‌లో ప్రచారం చేస్తున్న కోనేరు మధులిక, బీఆర్‌ఎస్ నాయకులు